# నవభూమి హైదరాబాద్

09 జులై,2025 బుధవారం|పేజీలు:14

www.epaper.navabhoomi.in


### నేను చర్చకు వస్తే ఢిల్లీకి రేవంత్‌రెడ్డి పారిపోయారు,

# కేటీఆర్ సెటైర్లు

- రైతుల సమస్యలపై చర్చకు సీఎం రాకపోవడాన్ని విమర్శించిన కేటీఆర్
- సవాల్ చేసి మాట తప్పడమంటే ఇదే!
- ప్రెస్‌క్లబ్‌లో ఆగ్రహం వెళ్లగక్కిన బీఆర్ఎస్ నేత
- రేవంత్‌కు చర్చలు తెలియదు, డ్రామాలు చేయడం మాత్రమే తెలుసు.. తీవ్ర వ్యాఖ్యలు
- నీళ్లు ఆంధ్రకు. నిధులు ఢిల్లీకి.. నియామకాలు తొత్తులకు!" రేవంత్ పాలనపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు.. చర్చ చేయటం రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కి రావాలని తాను సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి కోసం తాను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేచి చూస్తున్నానని స్పష్టం చేశారు. తనతో చర్చకు రాకుండా.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పారిపోయారనిసెటైర్లు గుప్పించారు. తాను చెప్పినట్లుగానే చర్చకు వచ్చానని.. రేవంత్‌రెడ్డి ఎక్కడంటూ మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఈ క్రమంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పరార్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్‌రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లింది యూరియా బస్తాల కోసం కాదని చెప్పుకొచ్చారు. ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవి కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. ఏ బేసిన్ ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్. నాలుగు రోజులు మోసాలు చేసి రేవంత్ తప్పించుకోవచ్చు... కానీ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. సవాల్ విసిరి మాట తప్పటం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని సెటైర్లు గుప్పించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాట తప్పారని ఎద్దేవా చేశారు. తనతో చర్చకు మంత్రులను అయినా పంపుతారనుకున్నానని కానీ వారు కూడా రాలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై మళ్లీ ఎప్పుడైనా చర్చకు పిలిచినా రేవంత్‌రెడ్డితో మాట్లాడటానికి తాను సిద్ధమేనని ఛాలెంజ్ చేశారు. ప్లేస్, టైం రేవంత్‌రెడ్డి డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి స్థాయికి తాము చాలని... కేసీఆర్ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు ఇస్తామని అన్నారని... బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారని.. వాటిని ఎందుకు పూర్తిగా ఇవ్వడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే: కేటీఆర్**

సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.



గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు.

కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి



### పోస్ట్‌మెన్‌లపై ఎలాంటి ఆంక్షలు

# విధించవద్దు

- అపార్టుమెంట్లలో ప్రవేశానికి అనుమతించాలి
- రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లకు సూచనలు
- ప్రభుత్వ సిబ్బందిని అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు
- సర్క్యులర్ జారీ చేసిన జిహెచ్‌ఎంసి కమీషనర్



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 8:** కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన తపాల శాఖకు చెందిన సిబ్బందికి ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని గ్రేటర్ కమీషనర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. హైదరాబాద్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ లేఖను అనుసరించి గ్రేటర్ కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు. జిహెచ్‌ఎంసి పరిధిలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ డెలివరీ సిబ్బంది ఉత్తరాలు బట్వాడా చేయడానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా చూడాలని అన్ని సర్కిళ్ల డిప్యూటీ కమీషనర్లను ఆదేశించారు. ఇవి తక్షణమే జరిగేలా పర్యవేక్షించాలని జోనల్ కమీషనర్లకు సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎత్తైన అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, బహుళ అంతస్తుల భవనాలలో తపాల శాఖకు చెందిన ఉత్తరాలు, పార్సెళ్లు డెలివరీ చేయడానికి పోస్ట్‌మెన్‌లను లోపలికి అనుమతిం చకుండా పలు ఆంక్షలు విధిస్తున్నారని లేఖలో పేర్కొన్నా రు. తపాల సిబ్బందిని సెక్యూరిటీ గార్డులు అడ్డుకోవడం, సర్వీస్ లిఫ్ట్‌లను మాత్రమే ఉపయోగించమని బలవంతం చేయడం, డెలివరీ వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి అనుమతించకపోవడం లాంటి పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొ న్నారు.

డెలివరీ చేయని వస్తువులను పర్యవేక్షించకుండా వదిలివేయాలని బలవంతం చేయడం, డెలివరీ సిబ్బందికి ఆలస్యం చేయడం, అసౌకర్యం కలిగించడం, ముఖ్యమైన ప్రభుత్వ, వ్యక్తిగత సమాచారాన్ని సకాలంలో అందించ డంలో ఇలాంటి ఆంక్షలు ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లకు అవగాహన కల్పించి ఖచ్చితంగా పాటించేలా చూడాలని డిప్యూటీ కమీషనర్లను గ్రేటర్ కమిషనర్ ఆదేశించారు.

అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలో పోస్ట్ ఆఫీస్ యాక్ట్-2023 ప్రకారం అనుమతించబడిన లెటర్ బాక్స్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే భారతీయ న్యాయ సంహిత-2023 చట్టంలోని సెక్షన్ 221 ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.

### తగ్గేదేలేదంటున్న హైడ్రా..

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**రాజేంద్రనగర్-నవభూమిప్రతినిధి:** అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు. రాజేంద్రనగర్‌లో మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పార్క్ స్థలం కబ్జా చేశారంటూ నలందానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు నలందానగర్‌కు హైడ్రా అధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహనాలకు అడ్డంగా మహిళలు పడుకున్నారు. తమ పట్టా భూముల్లో తాము నిర్మాణం చేసుకున్నామని పట్టాదారులు వాదించారు. హైదర్‌గూడ విలేజ్ సర్వే నంబర్‌లోని 16లో 1000 గజాల పార్క్ స్థలం కబ్జా చేసి ప్రహారీ నిర్మించారని హైడ్రా అధికారులు చెబుతున్నారు. భారీగా పోలీసు బందోబస్తు నడుమ ప్రహారీని



కూల్చివేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే.. రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేయడానికి వచ్చిన అధికారులతో వాగ్వాదానికి స్థానికులు దిగారు. దీంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్క్ స్థలం కబ్జా చేయడంతోనే కూల్చివేతలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు.

# పఠాన్ చెరులో ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్ఆర్ అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ బిల్ కలెక్టర్ల పదవి విరమణ కార్యక్రమం

## హాజరైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్ల పదవి విరమణ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి హాజరైయ్యారు.

బొల్లారం మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు నారాయణ,మహబూబ్ అలీ పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ బిల్ కలెక్టర్లు నారాయణ, మహబూబ్ అలీ ఇద్దరు బొల్లారం గ్రామ పంచాయతీ ఏర్పడిన అప్పటి నుంచి వారు బొల్లారం మున్సిపాలిటీగా మారిన తర్వాత ఇప్పటి వరకు సుమారు 38 సంవత్సరాలు వారు బొల్లారం మున్సిపాలిటీ కి ఎంతో సేవలను అందించారని గుర్తుచేశారు. వారి సేవకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పదని వారు చేసిన సేవలు పదికాలాలపాటు గుర్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కారించి మొమెంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, మేనేజర్ మల్లికార్జున్ స్వామి,ఆర్ఓ నర్సింలు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు







# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

- సీఎం నియోజకవర్గంలో ఒక న్యాయం.. మాకో న్యాయమా?
- రైతులకు రూ.70 లక్షలు, 300 గజాల స్థలం కేటాయించాలి
- రైతులను భయపెట్టి సంతకాలు చేయించొద్దు
- భూమి రికార్డుల్లో పేర్లు ఎలా మారాయి? విచారణ జరిపించాలి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- బాధిత రైతులతో కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం




**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నంబరు 109లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులకు ఎకరాకు 70 లక్షలు, 300 గజాల స్థలం, ఇల్లు ఇస్తున్నారు.

అదే న్యాయం మా గుమ్మడిదల రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నాం అని ఆయన నిలదీశారు. మంగళవారం రైతు సంఘాల నాయకులు బాధిత రైతులతో తహసీల్దార్ పరమేశంను కలిసి వినతిపత్రం అందచేశారు.

అనంతరం మీడియాతో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఈ భూమిని ఇండస్ట్రియల్ పార్క్‌కి కేటాయిస్తామని అన్నారు. అప్పుడు రైతులకు 600 గజాల స్థలం ఇస్తామని చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పటికీ రైతులకు 1000 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశాం. రైతుల పక్షాన నిలబడ్డామని అన్నారు. బాధిత రైతులకు 70 లక్షల నష్టపరిహారం, 300 గజాల స్థలం కేటాయించాల్సిందే అని అన్నారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులకు ఎకరాకు 70 లక్షలు, 300 గజాల స్థలం, ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే తరహాలో మా గుమ్మడిదల రైతులకు కూడా న్యాయం జరగాలి. మేము రాజకీయాల కోసం కాదని, రైతులకు అండగా నిలబడటానికే పోరాటం చేస్తున్నామని స్పష్టం చేస్తున్నాం. ఇతర పార్టీల నాయకులు కూడా రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు.

**రైతులను భయపెట్టి సంతకాలు చేయించొద్దు**

కొంతమంది స్థానిక నాయకులు కొంతమంది రైతులను తీసుకెళ్లి జిల్లా కలెక్టర్‌ను కలసి సంతకాలు చేయించుకున్నారు. ఇది న్యాయమా? భూములు స్వాధీనం చేసుకునే సమయంలో ఎలా సమావేశాలు పెట్టారో... ఇప్పుడూ అలాగే రైతుల అభిప్రాయాలను తీసుకుని, నష్టపరిహారం వివరాలు స్పష్టంగా తెలియజేయాలి. రైతులను భయపెట్టి సంతకాలు చేయిస్తే ఊరుకోం. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండానే అధికారులు ఎలా నిర్ణయాలు?**

రైతులకు నష్టపరిహారం కేటాయింపు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండానే అధికారులు ఎలా నిర్ణయాలు తీసుకుంటున్నారు? గతంలో నియోజకవర్గ స్థాయిలో వచ్చిన భూ సమస్యలకు ఎమ్మెల్యే న్యాయం చేశారు. ఈ విషయాన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని అన్నారు.

**భూమి రికార్డుల్లో పేర్లు ఎలా మారుతున్నాయి?**

సర్వే నంబరు 109లో అసలైన అర్హుల పేర్లు తొలగించి, ఓ నాయకుడు తన పేరును ఎలా నమోదు చేయించుకున్నాడో ప్రజలకు తెలియజేయాలి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో బాలకృష్ణారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, నారాయణ యాదవ్,బీరప్ప, శ్రీకాంత్ గౌడ్, పెంటయ్య, మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# బసవతారక నగర్ పేదలకు ఇండ్లు కట్టించాలి

- బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్
- గుడిసెవాసులను పరామర్శించిన సీపీఎం నాయకులు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 8:** బసవతారక నగర్ గుడిసె వాసులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. గచ్చిబౌలిలోని బసవతారక నగర్ గుడిసె వాసులను రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర సీనియర్ నాయకులు డిజి నరసింహారావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్, జిల్లా, మండల నాయకులు మంగళవారం పరామర్శించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలను ఇబ్బందులు పెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ పెద్దలు గుడిసెవాసులను ఖాళీ చేయించే కుట్రలకు పాల్పడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడైన ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారక నగర్ ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలను మభ్యపెడుతూ డబ్బులకు లొంగని వ్యక్తులపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగానే కోర్టులో ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ నాలుగు దశాబ్దాలుగా నివసిస్తున్న ఇక్కడి పేదలను ఖాళీ చేయించే పద్ధతి ఇది కాదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకొని బసవతారక్ నగర్ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెవాసులను పరామర్శించిన వారిలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్, సిపిఎం నాయకులు శోభన్, కృష్ణ, అతిక్, జార్జ కృప, అనిల్, శ్రీనివాస్, జంగయ్య, శివుడు, తదితరులు పాల్గొన్నారు

# దేవేందర్ నగర్‌కు ప్రైమరీ స్కూల్ మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం
- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు



ఉప్పల్ -నవభూమి: ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు,

ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవు. ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రఫీక్,లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అలీం, వెంకట్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి. స్వామి, కి. స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్, సునీత, మధు నాయక్, లక్ష్మణ్,ఆదిల్, అక్రమ్, నజీమ్,లత,తదితరులు పాల్గొన్నారు

## బిల్ కలెక్టర్ల వాళ్ళ సేవలు ప్రశంసనీయం

### ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి





**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** గత 30 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న బొల్లారం మున్సిపల్ బిల్ కలెక్టర్ల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్లుగా నారాయణ, మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సభలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బిల్ కలెక్టర్లుగా అంకితభావంతో 30 ఏళ్లుగా సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు రమణయ్య, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ హిల్స్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి కళ్యాణంలో పాల్గొన్న కాలనీ వాసులు, అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో అబ్బయ్య, కుమారస్వామి, సుధాకర్ యాదవ్ నరసింహ గౌడ్, రామచందర్, శంకర్ నాయక్,రాజ్ కుమార్, కొమురయ్య, నాగరాజు, పాల్గొన్నారు





# మేడిపల్లిలో వైభవంగా సీత్లా భవాని ఉత్సవాలు

- బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన పండగ





**మేడిపల్లి, నవభూమి, జూలై 8-** మేడిపల్లి మండల పరిధిలోని పి ఎన్ టి కాలనీలో బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీత్లా భవాని పండగను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తూ సాగే ఈ పండుగను ఆషాఢ మాసం, పెద్ద పుషాల కార్తి మంగళవారం రోజున దేశంలోని అన్ని రాష్ట్రాల బంజారా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. వర్షాకాలంలో పశువులకు, మేకలకు వ్యాపించే జ్వరాలు, వ్యాధులు రాకుండా, పంటలు సమృద్ధిగా పండాలని వనదేవతలైన సీత్లా భవాని అమ్మవార్లకు మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పలు కాలనీల బంజారా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు సంప్రదాయ దుస్తులతో హారిణి కుంకుమార్చనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రముఖ బంజారా నాయకులు గుగులోత్ టిక్యా నాయక్, వంకడోత్ రాంకోటి, ధనావత్ బద్రు నాయక్, మూడవత్ సంజీవ్ చౌహన్, చందులాల్ నాయక్, మనిరాం నాయక్, జేయం నాయక్ గోర్సింగ్ నాయక్, సురేష్ నాయక్, నెహ్రూ నాయక్, శ్రీకాంత్ నాయక్, అరుణ బాయి, యం. సునీత ధనావత్ శ్రీలత, కమలబాయి తదితరులు పాల్గొన్నారు

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

- భార్య పుట్టింట్లో ఉండగా ఘటన
- కేసు నమోదు చేసుకున్న పోలీసులు

**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఒకరు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపీహెచ్‌బీ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడిగిశెని చైతన్య (35) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కేపీహెచ్‌బీలోని ఎల్.ఐ.జి. 43, ఫేజ్ 7 నివాసంలో ఉంటున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 23న వడిగిశెని నాగ మౌనిక (31)తో చైతన్యకు వివాహమైంది. ఆషాఢమాసం సందర్భంగా జూన్ 21న మౌనిక పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, తిరుగడిమెట్టలోని తన పుట్టింటికి వెళ్ళింది. అప్పటి నుండి ఆమె తన భర్తతో తరచుగా ఫోన్‌లో మాట్లాడుతోంది. జూలై 7న రాత్రి 10 గంటల సమయంలో మౌనిక తన భర్తకు ఫోన్ చేయగా, చైతన్య నిరుత్సాహంగా, డల్‌గా మాట్లాడినట్లు ఆమె గుర్తించింది. ఇద్దరూ కొంత సమయం మామూలుగా మాట్లాడుకున్నాక కాల్ డిస్‌కనెక్ట్ అయ్యింది. ఆ తర్వాత రాత్రి 11 గంటల సమయంలో మౌనిక మళ్ళీ తన భర్తకు ఫోన్ చేయగా, అతను కాల్ తీయలేదు. ఆమె చాలాసార్లు ప్రయత్నించినా సమాధానం లేదు. దీంతో ఆమె తన మామగారికి ఫోన్ చేసి చైతన్యను చూడమని కోరింది. చైతన్య తండ్రి గ్రౌండ్ ఫ్లోర్‌కు వెళ్లి చూడగా, మెయిన్ డోర్ లోపల నుండి లాక్ చేసి ఉంది. ఆయన గట్టిగా పిలిచి తలుపు తట్టినా ఎలాంటి స్పందన లేదు. దీంతో ఆయన తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా, పడకగదిలో చైతన్య బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు.

ఈ విషయాన్ని చైతన్య తండ్రి ఫోన్ ద్వారా మౌనికకు తెలియజేశారు. తన భర్త జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని, తనకెలాంటి అనుమానం లేదని మౌనిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సిగాచి పరిశ్రమను సందర్శించిన ఎన్డిఎంఎ బృందం






**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ఇటీవల భారీ ప్రమాదం జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీని మంగళవారం జాతీయ విపత్తు నివారణ సంస్థ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్డిఎంఎ కేంద్ర బృందం కమిటీ సభ్యులు, సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలపై నిశితంగా అధ్యయనం చేశారు.పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదానికి గల కారణాలు అధ్యయనం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పరిశ్రమలలో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్వహణ సంస్థ కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘటన జరిగిన తీరును బృందం సభ్యులకు వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టిన సహాయక చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, పరిశ్రమల శాఖ, అగ్ని మాపక శాఖ,కార్మిక శాఖ, పోలీస్ శాఖ,రెవెన్యూశాఖల అధికారులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** నాచారం చౌరస్తాలో నాచారం,మల్లాపూర్ కాంగ్రెస్ నేతలతో కలసి వైఎస్ఆర్ జయంతిలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి నాచారం చౌరస్తా లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంటు,రుణమాఫీ,రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు.నేటీ తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో నాచారం,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎక్స్‌యూవీ 3ఎక్స్ ఆర్ఈవిఎక్స్’ సిరీస్ ప్రవేశపెట్టిన మహీంద్రా



**హైదరాబాద్, జూలై 08, (నవభూమి ):** దేశంలోని ప్రముఖ క్రీడా వాహన తయారీ సంస్థ మహీంద్రా మహీంద్రా, తన తాజా వాహన శ్రేణి ‘ఎక్స్‌యూవీ 3కక్స ఆర్ఈవిఎక్స్’ ను విడుదల చేసింది. ఈ కొత్త మోడళ్ల ప్రారంభ ధర రూ. 8.94 లక్షలు (ఎక్స్‌షోరూమ్).ఇటీవలే లక్షకు పైగా వాహనాలను విక్రయించిన ‘ఎక్స్‌యూవీ 3కక్స’, మహీంద్రా చరిత్రలో అత్యంత వేగంగా ఈ స్థాయిని అధిగమించిన క్రీడా వాహనంగా నిలిచింది. ఇప్పుడు విడుదలైన ‘ఆర్ఈవిఎక్స్’ శ్రేణి, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆకర్షణీయ రూపకల్పన, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన పనితీరు వంటి అంశాలతో అందుబాటులోకి వచ్చింది. ప్రధమ మోడల్‌గా ఉన్న ‘ఆర్ఈవిఎక్స ఎం’ లో 1.2 లీటర్ల ఎంస్టాలియన్ పెట్రోల్ ఇంజిన్ ఉండి, 82 కిలోవాట్ల శక్తిని, 200 న్యూటన్ మీటర్ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. బాడీ రంగులోనే ఉన్న ముందుభాగ గ్రిల్, వైశాల్యంగా విస్తరించే ఎల్ఈడి డే లైట్ లాంపులు, నలుపు చక్రాల కవర్లు, రెండు రంగుల పైకప్పుతో ప్రత్యేకమైన రూపాన్ని కలిగి ఉంది. వాహన అంతర్భాగంలో మెత్తటి నల్ల లెథరెట్ సీట్లు, 26 సెం.మీ టచ్ తెరతో కూడిన వినోద వ్యవస్థ, స్టీరింగ్ చక్రంపై నియంత్రణలు, నాలుగు ధ్వని వ్యవస్థలు ఉన్నాయి. భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగులు, కొండపై ఆగినపుడు అదుపును నిలుపుకునే హిల్ హోల్డ్ వ్యవస్థ, నాలుగు చక్రాలకు డిస్క్ బ్రేకులు, స్థిరత్వ నియంత్రణ వ్యవస్థ వంటి ముఖ్యమైన రక్షణ లక్షణాలు ఉన్నాయి. ప్రీమియం శ్రేణిలో వచ్చిన ‘ఆర్ఈవిఎక్స ఏ’ మోడల్ ధర రూ. 11.79 లక్షల నుండి మొదలవుతుంది. ఇందులో టర్బో చార్జ్ 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది 96 కిలోవాట్ల శక్తిని, 230 న్యూటన్ మీటర్ల టార్క్‌ను అందిస్తుంది. మాన్యువల్, ఆటోమేటిక్ గేర్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. రెండు 26 సెం.మీ డిజిటల్ తెరల ద్వారా సమాచార ప్రదర్శన మరియు వినోదం పరిపూర్ణంగా అనుభవించవచ్చు. అంతర్గతంగా పనోరామిక్ సన్‌రూఫ్, రెండు రంగుల లోపలి డిజైన్, ఆటోమాటిక్ వెలుతురు తగ్గించే వెనుక దర్పణం, అధిక నాణ్యత గల లెథరెట్ సీట్లు ఉన్నాయి. ఆధునిక సాంకేతికత కలిగిన ‘అడ్రినాక్స కనెక్ట్’ వ్యవస్థతో వాహనం అలెక్సా, ఆన్‌లైన్ దారినిర్దేశనం, అలాగే వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే లాంటి సదుపాయాలను కలిగి ఉంటుంది.ఈ మూడు మోడళ్లూ గెలాక్సీ గ్రే, టాంగో ఎరుపు, నెబ్యులా నీలం, ఎవరెస్ట్ తెలుపు, స్టీల్త్ నలుపు అనే ఐదు ఆకర్షణీయ రంగుల్లో అందుబాటులో ఉన్నాయి.

# తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయండి

- దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచండి
- కేంద్ర మంత్రి నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.









# ఎమ్మెల్యేని కలిసిన చక్రిపురం కాలనీ నూతన కార్యవర్గం

**ఉప్పల్ -నవభూమి:** చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీ లో చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమసాని అశోక్ ఎన్నికయ్యారు. మంగళవారం సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డ్రైనేజీ సమస్య మరియు రోడ్డు సమస్య ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి గారు ఉపాధ్యక్షులుగా కొండారెడ్డి, లాల్ సింగ్, సంయుక్త కార్యదర్శులు %దీ%. భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి ఉప కోశాధికారి



యాకయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం. చంద్ర రెడ్డి వి. బ్రహ్మాచారి పాల్గొన్నారు

## అల్వాల్లో అభివృద్ధికి అందరు సహకరించాలి

### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పిలుపు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 8:** ఆదర్శ్ నగర్ వెంకటాపురంలో 70 లక్షల విలువైన బాక్స్ డ్రెయిన్ మరియు 10 లక్షల విలువైన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ,తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి పనులు ప్రారంభించారు, కార్యక్రమంలో కాలనీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు

## ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన

### హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయండి - కాళ్ల జంగయ్య



**మేడిపల్లి, నవభూమి, జూలై 8-** వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం బోడుప్పల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పెట్టిన విధంగా వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారం చేపట్టి 18 నెలలైనా అమలు చేయట్లేదని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. పోరాటంలో భాగంగా రేపటినుండి ప్రభుత్వానికి వివిధ రూపాలలో నిరసనలు తెలుపుటకు జూలై 10,11,12న ప్రతి ఎమ్మెల్యేలకు వినతి పత్రం సమర్పణ. జులై 13 నుండి జూలై 28 వరకు జిల్లాల పర్యటనలు. ప్రభుత్వం అప్పటికి స్పందించకపోతే మహా గర్జనతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిప్పల శ్రీధర్, ఆవుల పాండు యాదవ్, తుక్కోజి అమర్, బోడుప్పల్ మున్సిపాలిటీ ఇన్చార్జి గుండ్ల నరసింహ, అన్నందాసు బిక్షపతి, రాజగోపాల్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం జగదిరిగుట్ట పరిధిలో ఆర్యవైశ్య సంఘం లో శాకాంబరి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పార్సి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్త, రేగురి ప్రవీణ్ , రమేష్ గుప్తా, వాస శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఆకుల ప్రభాకర్ గుప్త, జగదీష్ గుప్తా, శేఖర్ గుప్తా, ఉపేందర్ బిరెల్లి చంద్రశేకర్ గుప్త తదితర నాయకులు పాల్గొన్నారు



## కుషాయిగూడ పిహెచ్సీలో మహిళల రొమ్ము,

# గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం






**కుషాయిగూడ, జూలై 08,(నవభూమి న్యూస్) :** కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(జమ్మిగడ్డ)లో మంగళవారం మహిళల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు. మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, ఎంపీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, ఐఓఎల్ స్టేట్ హెడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ జాతీయ సభ్యులు మంకెనా శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ పి. రమేష్ శేఖర్ రెడ్డి, పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మహిళలకు ప్రాథమిక స్థాయిలో ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించే మిషన్ ను అంద జేయడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శోభ, పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, కనుకుల రజనీకాంత్ రెడ్డి, షేక్ అబ్దుల్ రహీం, చల్లా ప్రభాకర్, సంపత్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, సాహెబ్, తాళ్ల ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వే ట్రాక్ సమీపంలో గంజాయి సేవిస్తూ ఇద్దరి అరెస్ట్

■ **35 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**కూకట్పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** రైల్వే ట్రాక్ సమీపంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 35 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కెపిహెచ్బి పీఎస్లో సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్ యాదవ్ అందించిన వివరాల ప్రకారం. జూలై 7న రాత్రి 9:30 గంటల సమయంలో, అంబెడ్కర్ నగర్ కాలనీ వెనుక రైల్వే ట్రాక్ సమీపంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్.ఐ. శ్రీనివాస్ యాదవ్ సంఘటన ప్రాంతానికి వెళ్లగా రాత్రి 10:30 గంటల సమయంలో వారు ఇద్దరు వ్యక్తులు సిగరెట్లు తాగుతూ కనిపించారు. వారిలో ఒకరి చేతిలో నీలం రంగు కవరు ఉంది. పోలీసులు వారిని సమీపించగా, పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే, సిబ్బంది సహాయంతో వారిని పట్టుకున్నారు. నీలం రంగు కవరు తెరిచి చూడగా, లోపల ఒక పారదర్శక కవరులో ఘాటైన వాసనతో కూడిన ఎండిన ఆకుపచ్చని పదార్థం, కొన్ని ఓసీడీ పేపర్ ప్యాకెట్లు కనిపించాయి. వాటి గురించి ప్రశ్నించగా, అది గంజాయి అని వారు అంగీకరించారు. వెంటనే క్లూస్ టీమ్ సహాయంతో అది గంజాయి అని నిర్ధారించారు. మధ్యవర్తుల సమక్షంలో నిందితులను విచారించగా, వారి వివరాలు బయటపడ్డాయి. మొదటి వ్యక్తి ఎల్లారం రాజు (24), రెండవ వ్యక్తి పిట్ల శ్రీకాంత్ (25), లను గంజాయి గురించి ప్రశ్నించగా, రాజు గత రెండు సంవత్సరాలుగా ఓసీబీ పేపర్లలో గంజాయి నింపి స్నేహితులతో కలిసి సేవించే అలవాటు ఉందని తెలిపాడు. బాలానగర్ ఎక్స్ రోడ్ వద్ద తెలియని వ్యక్తుల నుండి తన స్నేహితులతో కలిసి తరచుగా గంజాయి కొనుగోలు చేసి, బహిరంగ ప్రదేశాల్లో సేవించేవాడని చెప్పాడు. ఇదే విధంగా 20 రోజుల క్రితం బాలానగర్ వద్ద తెలియని వ్యక్తుల నుండి రూ. 3000/కు 100 గ్రాముల గంజాయి కొనుగోలు చేశాడని, తనకు, తన స్నేహితుడు శ్రీకాంత్కు కావాల్సినప్పుడల్లా సేవించేవారని వెల్లడించాడు. జూలై 7న కూడా ఇద్దరూ ఓసీబీ పేపర్లలో గంజాయి సేవించాలని నిర్ణయించుకొని, రైల్వే ట్రాక్ సమీపంలోని బహిరంగ ప్రదేశానికి వెళ్ళగా, అక్కడ పోలీసులు వారిని పట్టుకున్నారు. ఎలక్ట్రానిక్ తూకం యంత్రంతో గంజాయిని తూకం వేయగా, 35 గ్రాములు ఉన్నట్లు తేలింది. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తు పోలీస్ స్టేషన్కు తరలించారు. మూత్ర నమూనాలను సేకరించి పరీక్షించగా, ఇద్దరికీ పాజిటివ్గా తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి విచారణ జరుపుతున్నారు.

## భారత ప్రభుత్వం చేనేత,

# జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం

■ **2024కి ఎంపికైన చేనేత కార్మికులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై8 :** దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో మన తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు దక్కడం గర్వకారణమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. యాదాద్రి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదకు చేనేత వస్త్రాల మార్కెటింగ్ విభాగంలో 8 కోట్ల టర్నోవర్ చేసినందుకు మరియు సహజ సిద్ద రంగులను ఉపయోగించి జీఐ ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్ తో పట్టుచీరను నేసిన గూడ పవన్ కు జాతీయ చేనేత అవార్డుకు ఎంపికయి చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచారని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే ఇటీవల చేనేత కార్మికుల కోసం రుణమాఫీ ప్రకటించి, 33 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్



పెరగడం కోసం ప్రత్యేక లేబుల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో ఉప్పల్ డీసీ ఆంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు.దేవేందర్ నగర్ కాలనీ లో నెలకొన్న ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ మరియు స్ట్రీట్ లైట్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ కడుతున్న సమయంలో విద్యుత్ షాక్‌తో ఆటో డ్రైవర్ మృతి

**కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో విషాదం**





**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. ఫ్లెక్సీ కడుతున్న సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే భాగ్యనగర్ కాలనీలోని సాయి బాబా దేవాలయం సమీపంలో నివసిస్తున్న జి. గ్నానేశ్వర్ (37) అనే ఆటో డ్రైవర్ ఆలయానికి ఫ్లెక్సీ కడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. గ్నానేశ్వర్ సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. అదే సమయంలో షాక్ సర్క్యూట్ తో పక్కనే అనుకోని ఉన్న జనతా బార్ షాప్ కు మంటలు అంటుకుని అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక యంత్రాలు సంఘటన ప్రాంతానికి వచ్చి మంటలను అదుపు చేశారు. కాగా మృతుడు నారాయణఖేడ్ మండలం, సాత్కంపల్లి గ్రామానికి చెందినవాడని, ప్రస్తుతం కూకట్‌పల్లిలో నివాసముంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సీఎం నివాళి

**అభివృద్ధి, సంక్షేమంలో ఆయన పాత్రను కొనియాడిన రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ వల్ల సాధ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ఆయన చిత్రపటానికి సీఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలతో ఉమ్మడి రాష్ట్ర ప్రజల్లో వై.ఎస్. శాశ్వతంగా నిలిచిపోయారని సీఎం పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చెప్పేవారని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీఎం అన్నారు

# వైఎస్సార్ పాలన ప్రతి ఒక్కరికి ఓ తెరిచిన పుస్తకం

- వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి శ్యామల
- కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్‌స్టాప్‌లో వేడుకలు
- వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో
- రక్తదానం, అన్నసమారాధన కార్యక్రమాలు




**కూకట్ పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రతి ఒక్కరికి ఓ తెరిచిన పుస్తకం లాంటిదని, దానిని అర్థం చేసుకున్న ప్రతి నాయకుడూ ప్రజలకు మంచి పాలన అందించగలడు అని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి శ్యామల వ్యాఖ్యానించారు. మంగళవారం కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పాలనను చూస్తే రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఎవరు సంతోషంగా లేరన్నారు. ప్రజలంతా విరక్తి చెంది తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో సూపర్ పాలన అందిస్తామని హామీ ఇచ్చిన టిడిపి కూటమి ఇప్పుడు అందరినీ ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. కానీ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదుని, ఇది బాధాకరమైందని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్ హయాంలో రైతులకు అండగా నిలబడి, సమస్యలు తక్షణమే పరిష్కరించామని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్రవేశాయని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని శ్యామల అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జిఎల్ఎన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, గాలి రెడ్డి, శేష సాయి రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, వెంకట రెడ్డి, తలసి రెడ్డి, శివ రెడ్డి, వైయస్సార్ అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నిస్సార్ సేవలు మరువలేనివి



**కుత్బుల్లాపూర్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** స్థానిక షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన నిసార్ యాది సభలో పాల్గొన్న కవులు కళాకారులు మాట్లాడుతూ నిసర్ ఒక ప్రజా కళాకారుడిగా సమాజ శ్రేయస్సుకోరి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, పసునూరి రవీందర్, పల్లె నర్సింహ, మాట్లాడుతూ ప్రజా కళాకారునిగా నిసార్ తెలంగాణ ప్రజానాట్యమండలిలో క్రియాశీలక పాత్ర వహించారని, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారని ఎటువంటి స్వార్థం లేనివాడు నిసార్ అన్నారు. అదేవిధంగా ఆయన రాసినటువంటి పాటలు ఏమైనా పుస్తక రూపంలో రాకపోతే వాటిని ప్రభుత్వంతో చర్చించి పుస్తక రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని వాళ్లు తెలిపారు, ఈ సందర్భంగా నిస్సార్ భాయ్ పాడిన పాటలను వాళు పాడిసబికులనుఆలోచింపజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ నేటి కవులు కళాకారులు నిసార్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయనతో పయనం చేయడం గర్వంగా ఉందని అన్నారు, శాంతి సంఘం నాయకులు కిషన్ రావు మాట్లాడుతూ నేటి యువత పెడతారు పడుతున్న ఈ తరుణంలో నిస్సార్ రాసినటువంటి పాటలను నేటికీ ప్రదర్శించే అవకాశం ఉందని వాటిని ప్రజానాట్యమండలి ఉపయోగించాలని హితువు పలికారు, కుల నిర్మూలన సంఘం నాయకులు రవుఫ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం నిస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవానికి నిస్సార్ లేని లోటు పూడ్చడం చాలా కష్టమని నిస్సార్ ను ప్రజానాట్యమండలి కోల్పోవడం తీరనిలోటని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ సహాయ కారదర్శి ఉప్పలయ్య, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శిమహేష్,హరినాథ్రావు,స్వామీ, సహదేవ్ రెడ్డి,సదానందం, సాయిలు,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు బాబు,కార్యదర్శి భాస్కర్,జర్నలిస్టు డప్పు రామస్వామి, తొండ వెంకట్,మల్లేష్, దుర్గయ్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రమీల, రాజేశ్వర్ రావు, కళాకారుడు బాలు,మహమ్మద్ నిసార్ కుమారులు రిజ్వాన్ మనవళ్లు, మహిళా సంఘం నాయకులు హైమావతి. ఈ సందర్భంగా క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి పాడిన పాటలు సబికులన ఆలోచింపజేశాయి

# వెంచర్ల పేరిట గీత కార్మికుల పొట్ట కొట్టొద్దు

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడ్చల్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** వెంచర్ల అభివృద్ధి పేరిట తాటి చెట్లను కూల్చివేసి గీత కార్మికుల పొట్ట కొట్టొద్దని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.పోచారం మున్సిపాలిటీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 311, 312, 313, 324,326 పి,327 పి లో దాదాపు 12 ఎకరాల్లో హెచ్ఎండిఎ లేఔట్ చేస్తున్న నిర్వహకులు కొర్రెముల గీత కార్మిక సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 85 తాటి చెట్లను తొలగించినందుకు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహారదీక్షలుచేపట్టారు.మంగళవారం దీక్షా శిబిరానికి మద్ధతుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరై మాట్లాడుతూ... ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తో పాటు జిల్లా కలెక్టర్ నుంచిఎన్ఎసితీసుకున్నప్పటికీ గీత కార్మిక సంఘం తీర్మానం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తాటి చెట్లను తొలగించేందుకు ఒక్కో చెట్టుకు దాదాపు రూ.897 వందల చొప్పున 85 చెట్లకు సుమారు రూ. 80 వేలు సంఘానికి చెల్లించడం సరైన పద్ధతి కాదన్నారు. తాతలనాటి నుండి 85 తాటి చెట్లను నమ్ముకొని 300 పైగాకుటుంబాలుజీవనంపొందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పల్లె బాబు రావు గౌడ్, దేశం బాలరాజ్ గౌడ్, కుర్ర విగ్నేశ్వర్ గౌడ్,అనిల్ గౌడ్, కట్ట దర్శన గౌడ్, భాస్కర్ గౌడ్, నగేష్ గౌడ్, వెంకట్ గౌడ్, పాల్గొన్నారు

# అషుఖానా ముత్యాలమ్మ పీర్ దర్శించుకున్న బండి రమేష్

### మూసాపేటలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహణ



**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో అషుఖనా వద్ద ఉన్న ముత్యాలమ్మ పీర్ (అలీ అబ్బాస్ పీర్) వద్ద సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, మోసిన్, మైసయ్య, భాశెట్టి ప్రభాకర్, తూము సచిన్, ఎండీ నయీమ్, యాకయ్య, నోముల సత్యనారాయణ, సల్మాన్, సాయిరాం పాల్గొన్నారు. అషుఖనా కమిటీ సభ్యులు గౌస్, షకీల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. స్థానికంగా భక్తుల తాకిడి మధ్య, శాంతియుత వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించారని నేతలు తెలిపారు.

# 35 బైకులు, 3 ఆటోలు ఓ కారుతో పాటు,బెల్ట్ షాపులో మద్యం సీజ్







**కుత్బుల్లాపూర్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పి.యస్ పరిధి మార్కండేయ నగర్ లో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు.పోలీసుల ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాలనగర్ ఏసిపి ఆద్వర్యంలో ఇద్దరు సిఐ లు,6గురు ఎస్ఐ,ట్రాఫిక్ 30మంది కానిస్టేబుల్ లతో ఏకకాలంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో పాత నేరస్తులు రౌడీ షీటర్ ఎవరైనా ఉన్నారా? ప్రస్తుతం వారి ఏమి చేస్తున్నారని ఆరా తీసారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.సరైన పత్రాలు లేని 35 బైక్ లు,3ఆటోలు,1కార్ తో పాటు ఓ బెల్ట్ షాప్ లో ఉన్న 20లీటర్ల మద్యం సీజ్ చేశారు

# వైఎస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- వైయస్సార్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు





**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో వైయస్సార్ సేవలను స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించారు. కెపిహెచ్బి టెంపుల్ బస్‌స్టాప్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ...ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత వైఎస్సార్ అని, ఆయన హయాంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. 2003లో చేపట్టిన 1450 కిలోమీటర్ల పాదయాత్ర తో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయన చేసిన గొప్ప యత్నం అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, రుణమాఫీ వంటి పథకాలు నేటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వైయస్సార్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పలు విభాగాల నుంచి పెద్ద ఎత్తున నేతలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దండుగుల యాదగిరి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, పి. నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎమ్సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.. అదేవిందగా వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు మధుసూదన్ రెడ్డి, జి ఎల్ ఎన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి శివారెడ్డి, కార్యకర్తలు, వివిధ డివిజన్ల కాంగ్రెస్ నేతలు భారీగా హాజరయ్యారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం

- కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి రమేష్‌లు



**కూకట్‌పల్లి, జూలై 8, (నవభూమి ప్రతినిధి):** గతవారం ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై మంగళవారం గాంధీభవన్‌లో సమీక్షా సమావేశం జరిగింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరైన నేపథ్యంలో, మేజర్ నేతలతో మహేష్ గౌడ్ విస్తృతంగా చర్చలు జరిపారు. కార్యక్రమం విజయవంతం కావడంపై జహీరాబాద్ పార్లమెంట్, కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్ బండి రమేష్ సహా పలువురు నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ కౌన్సెలింగ్

- బోనాల పండుగలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్
- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని ఏసీపీ హితవు
- నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలి



**కూకట్‌పల్లి, జులై 8, (నవభూమి ప్రతినిధి):** రానున్న బోనాల పండుగ నేపథ్యంలో బాలానగర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి.నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ కౌన్సెలింగ్‌లో బాలానగర్ పరిధిలోని 8 మంది రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ...రౌడీ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, వారిపై పోలీసు నిఘా ఉందని స్పష్టం చేశారు. రాబోయే బోనాల పండుగలో ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరాల వల్ల కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులను గుర్తు చేశారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉంటే రౌడీ షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సరళ, వినోద్ కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - జూలై 8 (నవభూమి ప్రతినిధి)** గాజులరామరం పరిధిలో వర్షాల కారణంగా దేవేందర్ నగర్ చౌరస్తా రావినారాయణరెడ్డి నగర్ ఈస్ట్ రహదారిలో పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ భాస్కర్ జోగారావు ఈశ్వర్ టెంపుల్ శ్రీనివాస్ తదితరులు

## డబుల్ బెడ్ అపార్ట్‌మెంట్ల సమస్యలను పరిష్కరిస్తా: రావుల శేషగిరీ





**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం పరిధిలో కైసర్ నగర్ ప్రాంగణ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ లో ఈరోజు కమిటీ ఎస్ఎస్సి వారితో పాదయాత్ర చేస్తున్న బిజెపి నాయకులు కార్పొరేటర్ గాజులరామారం రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ భాస్కర్ జోగారావు ఆంజనేయులు ప్రశాంత్ శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనమైన నివాళి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబ్దుల్లా కొత్వాల్ గాంధీభవన్లో తెలంగాణ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పసి హుస్సేన్ రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

# వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు

- రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు





**కూకట్‌పల్లి, జులై 8,(నవభూమి ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కేపీహెచ్‌బీ కాలనీలోని వైఎస్ఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై, వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడిగా, సామాన్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు పథకాలు నేటికీ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, మధు సూదన్ రెడ్డి, జి.ఎల్.ఎన్.రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, మందుముల సంతోష్ గుప్తా, దుర్గా ప్రసాద్ రావు, ప్రశాంత్ రావుతో పాటు వైఎస్ఆర్ అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్, సత్యం శ్రీరంగంలు హాజరు
- రక్తదానం, అన్నదానం నిర్వహించిన వైయస్సార్ అభిమానుల సంఘం
- రేవంత్ రెడ్డి కూడా వైఎస్సార్ కలలుగన్న ప్రజాపాలనను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారన్న వైఎస్సార్ అభిమాన సంఘంనేతలు

**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు కూకట్‌పల్లిలోని కే.పి.హెచ్.బి. కాలనీ టెంపుల్ బస్టాప్ నందు మంగళవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు శేరి సతీష్ రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్.రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు పాదయాత్ర చేసి, ప్రజల మనిషిగా ఎదిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. హామీలను నెరవేర్చడంలో, సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో ఆయన చూపిన కృషి ఆదర్శప్రాయమన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ తెలుగు రాష్ట్రాల్లో అమలవుతూనే ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వైఎస్సార్ కలలుగన్న రైతు పాలన, ప్రజాపాలనను కొనసాగించే దిశగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన సతీష్ రెడ్డిని పలువురు నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, గొట్టిముక్కల దేశాల్, సంజీవరావు, యాదగిరి, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సునీల్ యాదవ్, అస్మత్ బై, పులి శివ గౌడ్, బచ్చు రాజేశ్వరరావు, గంధం రాజు, బచ్చు మల్లి, గోవింద్ గౌడ్, అలీ, శంకర్, రేష్మ, సంధ్య, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు, చిటకూరు కృష్ణ, మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్‌పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# మానవ హక్కుల సంస్థకు నేషనల్ జాయింట్ సెక్రెటరీగా జింక దీపక్ ముదిరాజు నియామకం





**కుత్బుల్లాపూర్ – జూలై 8:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గంలోని గాజుల రామారం లో భారత్ మానవ హక్కుల సంస్థ చైర్మన్ ఎన్ కృష్ణారెడ్డి ఆఫీస్ నందు భారత్ మానవ హక్కుల సంస్థ జాతీయ జాయింట్ సెక్రటరీగా జింక దీపక్ ముదిరాజ్ జాతీయఎగ్జిక్యూటివ్ నెంబర్ జింక శ్రీకాంత్ ముదిరాజ్ నియమించారు, వీరు ఎన్నికైనందుకు శాలువాతో సత్కరించి వారికి నియామక పత్రాలు గుర్తింపు కార్డులు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత ఎప్పుడూ ముందుకు పోవాలని వీరికి ప్రజలకు పట్ల సేవస్ఫూర్తి కార్యక్రమాలు ఉండాలని అప్పగించినటు వంటి ఈ బాధ్యతలు ముందుకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ జింక శ్రీకాంత్ ముదిరాజ్, టెంపుల్ ప్రొటెక్షన్ జాకోర్ జ్యోతి, స్టేట్ మహిళా విభాగం ఘట్టం అనిల్ కుమారి, శ్యామ్ కుమార్ ముదిరాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం: సీఎం సవాల్‌కు బీఆర్ఎస్ కౌంటర్

### కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతలు ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 8:** రైతుల సంక్షేమానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అమలైన కార్యక్రమాలు, కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పథకాల గురించి చర్చిద్దామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు స్వీకరించి మంగళవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ చేరుకుని విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లకు పార్లమెంట్ చట్టం తప్పనిసరి

- తమిళనాడు మాదిరిగానే తెలంగాణలో కూడా పోరాటం అవసరం
- కాంగ్రెస్ బీసీలను మభ్యపెడుతోంది.. బూటకపు హామీలపై విమర్శలు
- బీసీలకు తగిన మంత్రివర్గ ప్రాతినిధ్యం ఇవ్వని ప్రభుత్వం
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** ఎంపీ వద్దిరాజు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వీ.శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, కోతి కిశోర్ గౌడ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్, జేడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారులి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బహిరంగ సభలో, ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, ఆ రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 69% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టం చేయించుకోవడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అదే మాదిరిగా తెలంగాణలో కూడా రిజర్వేషన్స్ అమలునకు బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకులు, నాయకత్వంపై మరింత వత్తిడి పెంచుతూనే ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి లోకసభలో 100 మంది సభ్యులు ఉన్నారని, ఇండియా కూటమి ఏంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గ నిర్దేశనంలో సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు. కాంగ్రెస్ బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం తీవ్ర విచారకరమన్నారు. మున్నూరుకాపు, యాదవ, ముస్లిం, లంబాడీ, కురుమ, చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాలకులను గట్టిగా నిలదీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనాభా దమాషా ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండే అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, బూటకపు హామీలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక, వాటిని నెరవేర్చలేక "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం కూడా మరింత ఐక్యతతో పోరాడుదామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# 9న ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా కృష్ణా జలాశయాల తరలింపుపై
- తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు మార్చిన విషయమై చర్చకు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గౌరవ అతిధులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్‌లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** ఆంధ్రప్రదేశ్ కు కృష్ణా జలాశయాలు అక్రమంగా తరలింపుతో పాటు బి.ఆర్.ఎస్ పాలనలో తుమ్మడిహాట్టి నుండి మెడిగడ్డ కు ప్రాజెక్టు మార్చిన అంశంపై బుధవారం రోజున డాక్టర్ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ నెల 9 న మద్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణా ప్రాంత ప్రజాప్రతినిధులకు ఈ అంశంపై సమగ్రమైన సమాచారాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు గౌరవ అతిథిలుగా పాల్గొననున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రాజ్యసభ, లోకసభ, శాసనమండలి, శాసనసభ సభ్యులతో పాటు హాజరుకానున్న రాష్ట్ర మంత్రివర్గం పాల్గొననున్న రాజ్యసభ, లోకసభ, శాసనమండలి, శాసనసభ సభ్యులతో పాటు కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అహ్వానలు నియోజకవర్గ ఇంచార్జ్ లు, కార్పొరేషన్ చైర్మన్ లకు నీటిపారుదల రంగ నిపుణులకు, అధికారులకు వ్యక్తిగతంగా ఆహ్వానాలు అంద జేశారు.
తుమ్మడిహాట్టి నుండి మెడిగడ్డకు ప్రాజెక్టును మార్చడంతో ఏర్పడిన దురదృష్టకరమైన పరిణామాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రజాప్రతినిధులకు వివరించి విరివిగా ఆ ప్రాజెక్టు మార్పు పై ఎన్.డి.ఎస్.ఏ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేసేందుకు ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు మెడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్ ల రూపకల్పన, నిర్మాణాలలో ఏర్పడ్డ సాంకేతిక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది
పైగా ప్రాజెక్టును మార్చడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం భారీ వడ్డీలతో చేసిన అప్పులు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గుదిబండగా మారిన అంశాన్ని కూడా ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించనున్నారు. 2014 నుండి 2023 సాగిన బి.ఆర్.ఎస్ పాలనలో ఆంధ్రప్రదేశ్ కు కృష్ణా జలాశయాలు అక్రమంగా తరలింపు పై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించ నున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** కృష్ణ ,గోదావరి నీళ్లపై శాసనసభలో చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కెసిఆర్ చర్చకు రావాలి రాష్ట్రం ఏమైనా పరవాలేదు కృష్ణ, గోదావరి నీళ్లు వాడుకోండని ఆంధ్రప్రదేశ్లో నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రకటించారా ?లేదా? ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ. వడ్డీ లేని రుణాలతో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం గత ప్రభుత్వం కన్నా రెండు వేల మెగావాట్లు అత్యధికంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. రెప్పపాటు అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుంది రైతుల సంక్షేమం కోసం ఒక్క సంవత్సరంలోనే 70 వేల కోట్లు ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం కట్టి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు. వాస్తవాలు బయటికి వస్తున్నాయని టిఆర్ఎస్ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారు

# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విలేకరులతో ముచ్చట్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు మంగళవారం ఉదయం విలేకరులతో మాట్లాడిన సందర్భంగా రాజ్యసభ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు గంగల కమలాకర్,వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు,సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,పాడి కౌశిక్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల, వేముల, ఎర్రబెల్లి తదితర ప్రముఖులతో కలిసి తెలంగాణ భవన్ లోలి మాణిక్ రావు,ముఠా గోపాల్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**మేడ్చల్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ ఆలయ 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు





# ఎంపీ వద్దిరాజు సన్నిహితులు ఆకుల రజిత్ పుట్టినరోజు వేడుకలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సన్నిహితులు ఆకుల రజిత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కేబీఆర్ పార్క్ సమీపాన ఉన్న జింఖానా క్లబ్ లో సోమవారం రాత్రి జరిగిన వేడుకలకు ఎంపీ రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమల్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేష్, హైదరాబాద్ మహానగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్ తదితర ప్రముఖులు హాజరై రజిత్ చేత కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కరించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్తలు మరికల్ పోత సుధీర్ కుమార్,తూడి ప్రవీణ్,రూట్స్ విద్యా సంస్థల అధినేత పడాల భిక్షపతి,ప్రముఖ న్యాయవాదులు లవంగాల అనిల్, ఊసా రఘు, విశ్రాంత జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబు, సీనియర్ పాత్రికేయులు దుర్గం రవీందర్, సతీష్,ప్రముఖ వ్యాపారవేత్త కూసం శ్రీనివాసులు,కోదాడ సింగిల్ విండో మాజీ ఛైర్మన్ ఆవుల రామారావు,
గో పరిరక్షకులు,సామాజిక వేత్త కాశెట్టి కుమార్,సినీ దర్శకులు సూర్యతేజ తదితర ప్రముఖులు ఈ వేడుకలకు హాజరై రజిత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం సహాయ నిధి నుంచి ఎల్వోసీ అందజేత

- **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ - జూలై 8:(, నవభూమి)** జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీ కాలనీకి చెందిన మహదేవ్ నారాయణ తండ్రి మహదేవ్ పండరీనాథ్ (70) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.50 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఈరోజు చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారుఈ సందర్భంగావారుమాట్లాడుతూ.తక్షణ సాయంతో కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులుగా నిలిచిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, చింతల్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పాపులు గౌడ్, సంపత్ రెడ్డి, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అభ్యుదయ రైతులకు ప్రోత్సాహం

- **వైఎస్ఆర్ పేరుమీద ఫౌండేషన్, అవార్డులు**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుగా అభ్యుదయ రైతులకు అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. అందులో భాగంగా వైఎస్ఆర్ పేరు మీద ఒక ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బంజారాహిల్స్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వచ్చే వర్ధంతి కల్లా ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేసి వ్యవసాయ రంగంలో నిష్ణాతులైన వారిని, వ్యవసాయంపై రీసెర్చ్ చేస్తున్న వారిని, ఈ ప్రాంత అభివృద్ధికి వ్యవసాయ రంగానికి దోహదపడుతున్న వారిని గుర్తించి వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ ను నిత్యం స్మరిస్తూ.. వారి ఆలోచనను ముందుకు తీసుకువెళతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర రెడ్డి అంటే మొదట గుర్తుకువచ్చేది వ్యవసాయం.. ప్రాజెక్టులేనని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెండు జీవనదుల్లో ప్రవహిస్తున్న నీటిని ప్రాజెక్టులు కట్టి నీటిని పంట పొలాలకు పారించిన ఆలోచన వైఎస్ఆర్ ది అని చెప్పారు. వైఎస్ఆర్ భౌతికంగా లేనిలోటును ఎవ్వరూ రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రజలకు తీర్చలేరని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

# పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట నవభూమి ప్రతినిధి జూలై 8:** జన్మదినాన్ని స్వగ్రామం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు అయితే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా మొదటిగా వారి చేతులతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

# ఒకొక్క రైతుకు 3300 గజాల భూమిని అలాట్ చేస్తా: జిల్లా కలెక్టర్ మాను చౌదరి





**మేడ్చల్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** బోడుప్పల్ దళిత సోదరుల భూమి S. No. 63/2 to% 63/25. 234 ఎకరాలు ల్యాండ్ పులింగ్ ఆగిపోయిన సందర్భంగా ఈరోజు జిల్లా కలెక్టర్ మాను చాదరి ని బోడుప్పల్ దళితులు తో కలిసి ల్యాండ్ పులింగ్ చేయాలి ఒక రైతుకు 3300 గజాలు అలాట్ మేంట్ ఇవ్వాలి అని కోరడం జరిగింది. త్వరలో అలాట్మెంట్ లెటర్ ఇస్తామ్ అని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది ఈ సమావేశం లో ఎమ్మె ల్యేతో పాటు తోటకూర వజ్రష్ యాదవ్ మంద సంజీవ రెడ్డి మీసాల కృష్ణ చిన్నగాలా కుమార్ చంటి శ్రీను రాపోలు ఉపేందర్ కే నర్సింహా అంబేత్కర్ సంఘము నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనరు

# అల్వాల్ డివిజన్ రీట్రీట్ కాలనీ వాసులు కల్వర్టు సమస్యపై సపోర్ట్ హామీలు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** అల్వాల్ డివిజన్ రీట్రేట్ కాలనీ వాసులు కల్వర్టును కాలనీ నుండి మళ్లీంపును అడ్డుకుంటామని బహిరంగంగా తెలిపారు. మంగళవారం అధికార పార్టీ కాంగ్రెస్ సభ్యులు కాలనీకి సంబంధించిన పరిసరాలను చూసి ఎలాగైనా కాలనీ వారికి సపోర్ట్‌గా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువచ్చి న్యాయం చేస్తానని తోట లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి వెంకటేశ్వరరావు జనార్ధన్ రెడ్డి కమలాకర్ రెడ్డి సూర్య ప్రకాష్ ప్రమోద్ బాపురెడ్డి మల్లికార్జున సుఖేందర్ సలీం నరసింహ తదితరులు పాల్గొన్నారు

## జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల

# ప్రతినిధి బృందం డాక్టర్‌తో మర్యాదపూర్వక సమావేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 8:** జర్మన్ ప్రతినిధి బృందం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల మంత్రిని కలుసుకున్నారు ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ కింద నర్సింగ్ ప్లేస్‌మెంట్‌లను ముందుకు తీసుకురావడానికి వివేక్ వెంకట స్వామిబీ ఈ రోజు సెక్రటేరియట్లో తెలంగాణ యువతకు భవిష్యత్తులో సహకారాన్ని అన్వేషిస్తుంది. జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం డాక్టర్ తో మర్యాదపూర్వక సమావేశం నిర్వహించిందివివేక్ వెంకట స్వామి, శ్రమ, ఉపాధి, శిక్షణ కర్మాగారాల గౌరవ మంత్రి. శ్రీ ఎం. .సందర్శించే బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి జెజ్నా హర్టిక్ మరియు మిస్టర్ అబ్దుల్మన్ అల్తాహ్లాహ్ ఉన్నారు, గిజ్ ఇండియాకు చెందిన సీనియర్ ప్రతినిధులు ఉన్నారు. కొనసాగుతున్న ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ (టిడబ్ల్యుపి) లో భాగంగా ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది - ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ మరియు టాంకామ్ ద్వారా అమలు చేయబడిన తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఉమ్మడి చొరవ. జర్మనీ అంతటా ప్రసిద్ధ ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగానా నుండి అర్హతగల నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. చర్చల సమయంలో,



గౌరవనీయ మంత్రి ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ యొక్క ఆస్బిల్డంగ్ ప్రోగ్రాం క్రింద ఐటిఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికి ఇటువంటి అంతర్జాతీయ సహకారాన్ని విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అతను సహకారం యొక్క కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఎంతో ఆసక్తిని వ్యక్తం చేశాడు మరియు సమీప భవిష్యత్తులోటాంకోమ్ ఇటువంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగిస్తారని మరియు అమలు చేస్తాడని హామీ ఇచ్చాడు. కొనసాగుతున్న నియామక ప్రక్రియలో భాగంగా ప్రతినిధి బృందం ప్రస్

# దేశవ్యాప్త సమ్మెకు సహకరించండి

- సిపిఐ జిల్లా కమిటీ రైతు సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు



**ఆల్వాల్,నవభూమి ప్రతినిధి, జులై 7:** 9 న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ కె ఎస్ రైతు సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు డి జంగయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వదిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నిమ్మల నరసింహులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు గత 11 సంవత్సరాలుగా పాలన చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక కర్షక క్షేమాన్ని విస్వరించి కార్పొరేట్ పారిశ్రామిక వేతలకు ఊడిగం చేస్తుందని నిమ్మల నరసింహ విమర్శించారు పోరాటాల ద్వారా సాధించుకున్ హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు అనేక చట్టాలను కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగో లేబర కోడ్ లు తెచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుంది అని అన్నారు ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వకుండా స్వామినాథన్ కమిషన్ వేసి సిఫారసులను అమలు చేయకుండా తై రైతంగా అని ఇబ్బందులు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య నాయకులు సిపిఐ జిల్లా నాయకులు కే సహదేవ్ పి చంద్రయ్య ఏఐటీయూసీ



నాయకులు బి నరేంద్ర చారి సిపిఐ మండల కార్యదర్శి అమరావతి బాబు మేస్త్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు

**ఆర్టీసీ బహుజన కార్మిక యూనియన్ సమ్మెకు మద్దతు**

జరగబోయే జాతీయ సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేయాలని యొక్క సమ్మెను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఏదైతే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా కూడికరిస్తూ ఇంప్లిమెంట్ చేయాలని ఆలోచనలో ఉందో దానికి వ్యతిరేకంగానే జాతీయ సంఘాల పిలుపు మేరకు జూలై 9 వ తారీకు సమ్మె ని విజయవంతం చేయాలని చేస్తామని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ గా సమ్మె నోట్స్ ఇవ్వడం జరిగింది మరియు ఏదైతే భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తున్నటువంటి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే ఏవైతే నాలుగు కోడ్లని వెంటనే వాపస్ తీసుకోవాలని యావత్ భారతదేశం లో ఉన్నటువంటి కార్మిక వర్గం కోరుకుంటుంది రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏది ఇంప్లిమెంట్ చేసిన దేశ ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటుంది.ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ గా ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ తెలిపారు

# సీఎం ప్రజావాణిని సందర్శించిన మధ్యప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్లబృందం

- సీఎం ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలతో భేటీ
- సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కార వేదిక
- ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమం
- మధ్యప్రదేశ్ డిప్యుటీ కలెక్టర్స్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, జులై 7:** జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణిని మధ్యప్రదేశ్ రాష్ట్ర డిప్యుటీ కలెక్టర్స్ బృందం సందర్శించింది. సీఎం ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి పని తీరు చాలా బాగుందని, ఇలాంటి విధానాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు తమ రాష్ట్ర ఉన్నత అధికారులకు సిఫార్సు చెస్తామని డిప్యూటీ కలెక్టర్స్ తెలిపారు.ఈ సందర్భంగా



మధ్యప్రదేశ్ డిప్యుటీ కలెక్టర్స్ సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి గురించి వారు డిప్యూటీ కలెక్టర్స్ కు వివరించారు. సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కార వేదిక అని, ఇది ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమం అని మధ్యప్రదేశ్ డిప్యుటీ కలెక్టర్స్ పేర్కొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు మద్దతుకు మద్దతునివ్వండి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 8:** దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతు ఇవ్వాలని అల్వాల్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే .రవిచంద్రన్. ప్రసంగిస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అలాగే కార్మికులను పర్మినెంట్ చేయాలని. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్ని విడనాడాలని. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని. సంఘటిత అసంఘటిత కార్మికులకు నెలకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటు కరణ ఆపాలని స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం గ్రాడ్యుయేటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని పాత పెన్షన్ విధానాన్ని పునర్ధరించాలని. ఎన్ పి ఎస్ .యు పి ఎస్ ని రద్దు చేయాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి. మహేందర్ మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఉప ప్రధాన కార్యదర్శి. బి. నరేందర్. మున్సిపల్ సంఘం అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు సయ్యద్ కౌసర్ డిఎన్ శేఖర్జె తి రుపతి,
బా ల్రాజ్ ఏ. నరసింహ జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ సర్కిల్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించడం కృషి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 8:** అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . మంగళవారం 135 డివిజన్ వెంకటాపురం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మొదటగా ఇందిరానగర్ లో 14 లక్షల వ్యయంతో కూడిన పనులకు సుభాష్ నగర్ లో కూడా 13 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్ సయ్యద్ మోసిన్ ప్రభాకర్ విజయ శేఖర్ శంకర్ డోలి రమేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు. 133 డివిజన్ మచ్చ బొల్లారంలో బేడ బుడగ జంగం బస్తీ లో సమస్యలపై బస్తీ వాసుల నుండి తెలుసుకున్నారు ముఖ్యంగా డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ మరియు నల్ల పోచమ్మ అమ్మవారి గుడి నిర్మాణానికి సహాయపడాలని విన్నవించారు కాలనీవాసులు అశోక్ నవీన్ కార్తీక్ పవన్ నరసింహ యాదగిరి ముత్యాలు నాయకులు డోలి రమేష్ పవన్ శోభన్ బాబు వెంకటేష్ యాదవ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. రాజీవ్ వీకర్ సెక్షన్ వెంకటాపురం డివిజన్, 135 డివిజన్ సుభాష్ నగర్ లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన





# వైఎస్సార్‌కు నివాళులు అర్పించిన మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి, తోటకూర జ్యేష్ట యాదవ్

**మేడ్చల్ – జూలై 8:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ తరుపున ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైస్ ఎస్ జశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగాఘట్కేసర్ మున్సిపల్ లోనిఘట్కేసర్, అవుషాపూర్అంకుశాపూర్ లో ముఖ్య అతిథిగా పాల్గొని డా. ఋూవిగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించినమేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చెందర్ రెడ్డి,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్, మాజీ కౌన్సిలర్ కడ పోల్ల మల్లేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి కవాడి మాధవ రెడ్డి, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ వార్డు సభ్యులు వెంకట్ నారాయణ ముదిరాజ్,మేడబోయిన జంగయ్య ముదిరాజ్, కంచర్ల వెంకట్ రెడ్డి,సురేష్ నాయక్,మైనారిటీ అధ్యక్షులు ఫరూక్ భాయ్, యూత్



అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు రాజ రత్నం, అంకుశాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .శంకర్,అవుషాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సల్మాన్ నాయకులు వామన్ రెడ్డి, సిరాజ్ ,మల్లేష్ యాదవ్, సుధాకర్, వేణు ,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతారు

- అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి
- కెపిహెచ్బి కాలనీలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు
- వైయస్సార్ సేవలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయి





**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** వైయస్ రాజశేఖర్ రెడ్డి భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతారని అనంతపురం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కెపిహెచ్బీ కాలనీ రమ్యా గ్రౌండ్ వద్ద వైయస్సార్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేస్తూ, వైయస్సార్ జోహార్ అంటూ ఆయన అభిమానులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనంతపురం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ...ఆయన సేవలు ప్రజల జీవితాల్లో శాశ్వత ముద్ర వేశాయి కొనియాడారు. ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు చేరువయ్యాడు అని అన్నారు.

**విప్లవాత్మక పథకాల ఆధ్వర్యుడు:**

ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర సేవలు, 104 ఆరోగ్య వాహనాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలకట్టలేని మార్పులు తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 2003లో చేపట్టిన చారిత్రక పాదయాత్ర వైయస్సార్‌ను ప్రజలకు మరింత దగ్గర చేసిందని, 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో అది కీలకంగా నిలిచిందన్నారు. ఆయన తన 31 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారి కూడా ఓటమి చూడలేదని, ఆరు సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన ఘనత ఆయన సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమానులు సుబ్రమణ్యం రెడ్డి, గాలి రెడ్డి, జి.ఎల్. నాగిరెడ్డి, చిన్నారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్కె శేషసైనా రెడ్డి, సాయి రెడ్డి, ఆర్‌వి. కచ్చిన్, రామిరెడ్డి, ఆదిరెడ్డి, గౌతంరెడ్డి, శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేందర్, డి. వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పిహెచ్‌సీలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం






**ఉప్పల్ –నవభూమి:** కుషాయిగూడ పి హెచ్ సి (జమ్మిగడ్డ)లో మంగళవారం బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు. డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ శోభ.మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి,ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, పియూష్ మిట్టల్,మంకెనా శ్రీనివాస్ రెడ్డి, హమహితా డైరెక్టర్ పి.రమేష్ శేఖర్,రెడ్డి,పిహెచ్ సీ ఇంచార్జి డాక్టర్ రమాదేవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి

# ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- జన హృదయ నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళ్లులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి
- వైఎస్ఆర్‌కు నివాళ్లులు ఆర్పించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి
- మహదేవ్‌పూర్‌లో వైఎస్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులు వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆర్ఎ శ్యామల
- వైఎస్‌కు నివాళులర్పించిన మాజీ డిప్యూటీ ధన్ రాజ్ యాదవ్

**కుత్బుల్లాపూర్ - జూలై 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు కాలినడకన బయలుదేరారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూవై ఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన,అభివృద్ధి,రజనీతిగ్నమైనఆలోచనలుఎప్పటికిమర్చిపోలేనివాన్నారు. వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తుశారు..ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫిజు రియంబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి చాలా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు, ఎన్ఎస్ యుఐనాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రగతి నగర్ లో విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ ,ఎన్ఎస్ యుఐ యకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్

దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలుఈరోజు ప్రజల హృదయాలలో మహారాజుగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రగతినగర్, రాజీవ్ గృహకల్ప లోని వై ఎస్ ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయనను స్మరిస్తూ కె ఎస్ ఆర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోకు మార్యాదవ్,వీరబాబు గౌడ్, రవీందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, బండ్ల విజయ్కుమార్, నారాయణరెడ్డి, రఫత్,తులసి దాస్, బొట్టు రవీందర్, ఆదిరెడ్డి, రవికుమార్, ఏ వి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేందర్ యాదవ్, అంబారెడ్డి, మందలపురమేష్, పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వరరావు, సత్య ప్రసాద్,ప్రేమకుమార్, రఘు,మహిపాల్, లక్ష్మణ్,ప్రభాకర్ రెడ్డి,బాలకృష్ణ, పీతాని శ్రీనివాసరావు,వెంకట్ రెడ్డి,ఆటో శ్రీను, గౌస్, రామానాయుడు, సుధాకర్,సుదర్శన్, చిరంజీవి, రామచంద్రనాయక్, నాగభూషణం, ఏడుకొండలు, భుజంగరావు, శివ నాగరాజు యాదవ్,రాధా, జ్యోతి, మార్తమ్మ, సరితరెడ్డి, నవ్య, సత్యవతి, చిన్ని, వరలక్ష్మి,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జననేత. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల. ఆశాజ్యోతి డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం.గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో. కుత్బుల్లాపూర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో. నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అధికార ప్రతినిధులు. ఆరే శ్యామలకారుమూరి వెంకట్ రెడ్డి. స్పోక్. పర్సన్స్. జయంతి వేడుకల్లో. కేక్ కట్ చేయించి. వైయస్సార్సీపీ నాయకులకు అభిమానులకు. శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పాల్గొనటువంటి వైయస్సార్ అభిమానులు. ఆదినారాయణ రెడ్డి. శ్రీనివాస్. రమేష్. రాఘవరెడ్డి. రాజు. సుబ్బారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ఉదయ్. రాజు. దయామని. లలిత. మన్మధరావు. రాంభూపాల్ రెడ్డి. రామాంజనేయులు. రమేష్ రెడ్డి. తదితరులుపాల్గొనడంజరిగిందితెలుగు నేలపై చెరగని జ్ఞాపకం మహానేత వైఎస్సార్ 76వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత నేత ,మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వారిని మనసారా స్మరించుకుంటూ ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్. మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ డా. వైస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు. ఈ కార్యక్రమంలో నాయకులు సంబాశివా రెడ్డి, కుమార్ రెడ్డి,బొబ్బ శ్రీనివాస్, మేకల మధుసూదన్, స్వామి, నాగ శ్రీనివాస్, సలీం, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వెంకటేష్ వైయస్, వెంకట్ రావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ముకంటి, లక్ష్మాజీ, వెంకరెడ్డి, రవీందర్, బుజ్జి, రవి ప్రసాద్, శివ,యువకుడు ఆవుల రామ్ చరణ్, మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగినది.








# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్‌నగర్‌లో వనమహోత్సవం

**హైదరాబాద్ జూలై 8,( నవభూమి ప్రతినిధి):**లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్‌లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్ఛభారత్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి యశశ్రీ సమక్షంలో విద్యార్థులు పాఠశాల దగ్గర నుంచి ర్యాలీగా బయలుదేరి పురవీధుల గుండా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మొక్కలు నాటుపెట్టి వాటి సంరక్షణ బాధ్యతలను ఒక్కొక్క క్లాస్ వారికి అప్పగించడం జరిగింది వన మహోత్సవం కార్యక్రమం పేరు మీద నిర్వహించిన పోటీలలో విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో మొక్కలను పాఠశాలకు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వచ్ఛభారత్ మిషన్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి యశశ్రీ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛతను పాటించాలని పరిశుభ్రమైనటువంటి జీవన విధానాన్ని అలవాటు చేసుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం పవన శ్రీనివాస్ మాట్లాడుతూ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డాక్టర్ కదారి చంద్రశేఖర్ రెడ్డి గారు చేసే కార్యక్రమాలు విద్యార్థుల్లో అవగాహనతో పాటుగా మంచి మార్పుకు నాంది పలుకుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న ప్రముఖ యోగ గురువు గోపాల్ దాస్ రాము అనిత శోభన్ బాబు  విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.















# కూకట్‌పల్లిలో కల్తీ కల్లు కలకలం

- 13 మందికి అస్వస్థత, ఆసుపత్రికి తరలింపు
- కల్తీ కల్లు నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే గాంధీ హెచ్చరిక








**కూకట్‌పల్లి, జూలై 8,( నవభూమి ప్రతినిధి):** కూకట్ పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు ఘోరం మరోసారి ప్రాణాల మీదకు ముప్పు తెచ్చింది. సోమవారం హైదర్నగర్ డివిజన్ లో జరిగిన ఘటనలో కల్తీ కల్లు తాగిన 13 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. వీరిలో తొమ్మిది మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. వాంతులు, విరోచనాలు, తీవ్ర తలనొప్పి, లో బీపీతో బాధపడుతున్న బాధితులను వారి కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక రాందేవ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. బాధితులు హైదర్‌నగర్, ఎల్లమ్మబండ తదితర కాలనీలకు చెందినవారని అధికారులు గుర్తించారు.

పోలీసులు, ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగారు. కల్లు తాగడం వల్లే వీరు అస్వస్థతకు గురయ్యారని ఆసుపత్రి సిబ్బంది గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కూకట్ పల్లి పోలీసులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని బాధితుల వద్ద నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు రంగంలోకి దిగి కల్తీ కల్లు సరఫరాదారులపై దృష్టి సారించారు.

**అధికారుల స్పందన..**

బాధితుల ఆరోగ్య పరిస్థితిపై మెదక్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరి స్పందించారు. ప్రస్తుతం బాధితుల పరిస్థితి నిలకడగా ఉందన్నారు. సమీపంలోని కల్లు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాం అని ఆమె తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ కల్లు దందాపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

**మెరుగైన వైద్యం కోసం 13 మంది బాధితులు నిమ్స్‌కు తరలింపు...**

కూకట్‌పల్లిలో కల్లు సేవించి అస్వస్థతకు గురైన 13 మంది స్థానిక రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా... వీరిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే 13 అంబులెన్స్‌లు రాందేవ్ రావు ఆసుపత్రికి చేరుకున్నాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, అస్వస్థతకు గురైన 13 మందిలో ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉందని, బాధితులకు నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మరింత సమాచారం అందాల్సి ఉందన్నారు.

కాగా ఘటనపై స్పందించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ఈ ఘటనకు కారణమైన కల్లు దుకాణాలతో పాటు వాటి నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్‌పై నర్సింగ్ నియామకాలు

- కార్మిక శాఖ మంత్రి డా వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్మన్ డెలిగేట్స్





**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, జూలై 8:** జర్మనీ ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఈ రోజు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ ఫ్యాక్టరీల శాఖ మంత్రి  డా. వివేక్ వెంకటస్వామి గారిని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు టామ్‌కామ్ వైస్ చైర్మన్ ఐ.ఏ.ఎస్. అధికారి దాన కిషోర్ పాల్గొన్నారు. జర్మనీ బృందంలో మిసెస్ బియాంకా మారియా కుంజ్, మిసెస్ డెజెనా హర్టిక్, అబ్దుల్ రెహ్మాన్ ఆల్తాహ్లెహ్,  ఇండియా ప్రతినిధులు ఉన్నారు. ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్  కింద తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ఉచిత జర్మన్ భాషా శిక్షణతోపాటు, ఆ  వారు జర్మనీలోని ప్రఖ్యాత ఆరోగ్య సంస్థల్లో నియమితులవుతారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు, నర్సింగ్ రంగానికి పటిష్టంగా తోడ్పాటు ఇవ్వడంతోపాటు, ఇతర రంగాల్లోనూ ముఖ్యంగా విద్యార్థులకు ప్రోగ్రాం ద్వారా అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ సహకారాలతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు బేగంపేట పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఎంపికైన  బ్యాచ్ నర్సులు ఇప్పటికే 1 స్థాయి జర్మన్ భాష శిక్షణ పూర్తి చేసి అక్టోబర్–నవంబర్ 2025లో జర్మనీలో చేరనున్నారు. టామ్‌కామ్ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్ర యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలను సమకూర్చడంలో ప్రభుత్వం పటిష్టంగా ముందడుగు వేస్తుందని మంత్రి  డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి  స్పష్టం చేశారు